https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదారబాద్

శనివారం

07, మార్చి,32026

సంపుటి : 10

సంచిక : 130

పేజీలు : 8.00

వెల : 5.00

# ప్రజల మద్దతుతో పాలన సాగిస్తున్నాం

- మీ అందరి మద్దతుతనే గెలిచాం
- మాటలు, మూటలతో గెలిచి రాలేదు
- మా వద్ద ఎలాంటి అక్రమ సంపాదనా లేదు
- వర్గీకరణ కోసం చేసిన పోరాటానికి మద్దుతగా నిలిచా
- మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి






హైదరాబాద్,తరంగాలు

చిత్తశుద్ధితో ప్రజాసమస్యలు పరిష్కరిస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజాపాలనలో ప్రజలంతా సంతోషంగా ఉన్నార న్నారు. శుక్రవారం హైదరాబాద్ శిల్పకళావేదికలో మాదిగ ఎంప్లాయిస్ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## సివిల్ సర్వీసెస్‌లో ఎస్సీ స్టడీ సర్కిల్ విద్యార్థుల ప్రతిభ

- స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులకు ర్యాంకులు
- జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం
- రాష్ట్రానికి గర్వకారణం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



హైదరాబాద్,తరంగాలు

దళిత వర్గాల యువతకు నాణ్యమైన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025 తుది ఫలితాల్లో తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లాకు చెందిన ఆశిష్ దేశవ్యాప్తంగా 676 ర్యాంక్ సాధించగా, ములుగు జిల్లాకు చెందిన ఆ. ప్రవీణ్ కుమార్ 793 ర్యాంక్ సాధించారు. వీరికి ఇండియన్ పోలీస్ సర్వీస్ పొందే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు.

## ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

### డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి




2లో

## అయోధ్యలో అమితాబ్ భూమి కొనుగోలు

రూ.35 కోట్లతో 2.67 ఎకరాల భూమి సేకరణ



అయోధ్య,తరంగాలు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక నగరం అయోధ్యలో బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ భారీ పెట్టుబడి పెట్టారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ హౌస్ ఆఫ్ అభినందన్ లోధా నుంచి రూ.35 కోట్లతో 2.67 ఎకరాల విస్తీర్ణం కలిగిన స్థలాన్ని కొనుగోలు చేశారు. సంబంధిత లావాదేవీని శుక్రవారం పూర్తి చేసినట్లు లోధా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. అయోధ్యలో అమితాబ్ ఇప్పటికే పలు పెట్టుబడులు పెట్టారు. ఒక్క లోధా ప్రాజెక్ట్‌ల్లో మూడు చోట్ల, మొత్తంగా అయోధ్యలో నాలుగు చోట్ల పెట్టుబడులు పెట్టారు. అయోధ్య రామ మందిరానికి దగ్గర్లో లోధా సంస్థ అభివృద్ధి చేసిన సరయు ప్రాజెక్ట్‌లో 2024 జనవరిలో అమితాబ్ తొలుత స్థలం కొనుగోలు చేశారు.

# ప్రజలను ఏమార్చే పాలన

## రెండేళ్లుగా అదే చేస్తున్నారు

### మరోమారు ప్రజలను మోసం చేసే యత్నం

### గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు

### 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు



హైదరాబాద్,తరంగాలు: గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ వైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.

## యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

### అసలు యుద్ధం మొదలయ్యిందే ఇప్పుడు

### అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం

2లో




## మరోమారు బొత్సకు అస్వస్థత

### బిపి హెచ్చు తగ్గులతో అలసట

### వెంటనే వైద్యులను పిలిపించి పరీక్షలు



2లో

సంపాదకీయం

# ఈ యుద్ధం ముగిసేదెలా ?

పశ్చిమాసియా యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు. దీనికితోడు ఇది మూడో ప్రపంచ యుద్ధంగా మారబోతుందా అన్న భయాలు వెల్లడవుతున్నాయి. ఎందుకంటే ఇజ్రాయిల్, అమెరికాల దూకుడు తగ్గడం లేదు. ప్రతిగా ఇరాన్ కూడా విధ్వంసం సృష్టిస్తోంది. ఓ రకంగా చెప్పాలంటే ఇరాన్‌ను అమెరికా తక్కువ అంచనా వేసినట్లుగా అర్థం అవుతోంది. మరోవైపు యుద్ధాన్ని ఆపాలని చైనా, రష్యాలు రంగంలోకి దిగాయి. ఇరాన్‌కు ఈ రెండు దేశాలు మద్దతు ప్రకటించాయి. దీంతో ఏంజరగబోతుందో అన్న ఆందోళన సహజంగానే కలుగుతోంది.తాజాగా చైనా నోరు విప్పడంతో ఈ యుద్ధం కీలకమైన మలుపు తీసుకునే అవకాశం లేకపోలేదు. ఒకవేళ ఇరాన్‌లో రహస్యంగా కొనసాగుతున్న న్యూక్లియర్ రియాక్టర్ ఏ మాత్రం లీక్ అయినా, ఇరాన్, పరిసర ప్రాంతాల్లో ఉన్న దేశాలకు కూడా ముప్పు ముంచుకొస్తుంది. దీనిపై ఇటు ఇరాన్‌కు అటు అమెరికాకు కూడా అవగాహన ఉండివుంటుది. కానీ ఎందుకో ఇరాన్ కూడా తమ దాడుల తీవ్రత పెంచింది.ఈ యుద్ధంతో ఇప్పటికే మధ్య ప్రాచ్యం మండిపోతోంది. ఇరాన్ సార్వభౌమత్వాన్ని కాపాడతామంటూ చైనా రంగంలోకి దిగడంతో ప్రపంచ దేశాల్లో మూడో ప్రపంచ యుద్ధ భయాలు కనపడుతున్నాయి. ఇదే సమయం లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరిన్న భీకర దాడుల్ని చేసేందుకు సిద్ధమౌతున్నట్లు ప్రకటించారు. యుద్ధం మరో నాలుగైదు వారాలు తప్పదని ట్రంప్ ముందే హెచ్చరించారు. ఆ వెనువెంటనే యుద్ధ తీవ్రత ఎలా ఉంటుందో కూడా చెప్పనే చెప్పారు. ఎనిమిది అరబ్దేశాలు ఇరాన్ దాడులతో విలవిల్లాడు తున్నాయి. ఇరాన్ అమెరికాతో రాజీ చర్చల కోసం ఏవిధంగానూ ప్రయ త్నించడం లేదు. మరోవైపు హర్మూజ్ జలసంధి మూసివేయడంతో ప్రపంచం మీద చమురు భారం పడుతోంది. సంక్షోభం తప్పేలా లేదు. అమెరికా మాత్రం చర్చలకు ఆలస్యం అయ్యిందని బెదిరిస్తోంది. ఇరాన్‌లో తదుపరి ఎవరు నేతగా ఉండాలో తామే నిర్ణయిస్తామని కూడా ట్రంప్ ప్రకటించాడు. ఇకపోతే ఇరాన్ దాడులతో గల్ఫ్ దేశాలు ముప్పు ముంగిట ఉన్నాయి. సౌదీలోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రం,రిఫైనపై ఇరాన్ దాడి చేయడంతో చమురు సరఫరా ఆగిపోయింది. ఇరాన్ తన హోర్ముజ్ జలసంధిని మూసి వేస్తే ప్రపంచ దేశాలకు అందే చమురు సరఫరా ఆగిపోగలదని అనుభవంఓలకి వచ్చింది. ఈ క్రమంలో బహ్రెయిన్ పోర్టులో ఆగి ఉన్న అమెరికాకు చెందిన స్టెనా ఇంపరేటివ్ చమురు నౌక పైనా డ్రోన్ దాడులు జరిగి మంటలు చెలరేగాయి. ఇరాన్ ప్రతీకార దాడుల్లో ప్రధానంగా అమెరికా తదితర దేశాల చమురు నౌకలు దెబ్బతింటే ఆయా దేశాలు ఇక చమురుకు కష్టాలు పడాల్సిందే. ఒకవైపు అమెరికా యుద్ధనౌకల మోహరింపు. మరోవైపు ఇరాన్, రష్యా యుద్ధ నౌకలు సంయుక్త నావికాదళ విన్యాసాల కవ్వింపుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. యుద్ధ జ్వాలలు మింటికెగయడంతో భారత్ దేశంతో సహా ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు, పప్పు ధాన్యాలు, నూనెల ధరలపై విపరీతమైన ప్రభావం పడుతోంది. ఇప్పటికే దక్షిణ కొరియా, జపాన్, చైనా స్టాక్ మార్కెట్లు అతలాకుతలమయ్యాయి. తాజా పరిస్థితుల రీత్యా యుద్ధ సంకేతాలు విస్తరించి ఆయా దేశాలు ఏదో ఓ పక్కకు చేరిపోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా ఉన్నందున యుద్ధం మరికొంతకాలం తమ ప్రతాపాలను చూపిస్తుంది. యుద్ధం ఆగినా యుద్ధకాలపు ప్రభావాలు అంతత్వరగా ఉపసంహరణ జరుగదు. ఆ తర్వాత కూడా మార్కెట్లు కోలుకోవడానికి, పెరిగిన ధరలు తగ్గడానికి మరెంతో కాలం పడుతుంది. ఎందుకంటే ఇప్పట్లో ఈ యుద్ధం ముగిసేలా లేదు. ఇరువైపులా భీకర యుద్ధమే సాగుతోంది. ఎవరూ తగ్గేటట్లు లేరు. నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసాయి. ఈ దాడిలో ఏమరుపాటున ఆ అణుకేంద్రం నుంచి వెలువడే అణుధార్మికత ప్రమాదకరమే. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అమెరికా అధినేత ట్రంప్ ప్రయత్నిస్తున్న తరుణంలో చైనా ఇరాన్‌తో చేయికల్పడం ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందోనని సర్వత్రా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. రష్యా కూడా రంగంలోకి దిగితే ఇక అది ప్రపంచ యుద్ధానికి దారితీయవచ్చు. మరోవైపు ఉక్రెయిన్ కూడా ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికాతో చేతులు కలిపింది. ఇది సహజంగానే రష్యాకు గిట్టదు. మొత్తంగా ప్రపంచ దేశాలు రెండు వర్గాలుగా ఏర్పడితే వినాశనం తప్పదు. ప్రజలు ఆకలిచావులకు లోను కావాల్సిందే. ఈ క్రమంలో యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నాలు సాగాలి. ఇరు దేశాల మధ్య ఇగోలను చల్లార్చాలి. ఈ దశలో ఎవరు ముందుకు వస్తారన్నదే ముఖ్యం.

# ఇజ్రాయిల్‌పై తీవ్రమైన ఇరాన్ ప్రతిదాడులు

## డిమోనా అణు కేంద్రంపై దాడికి ఇరాన్ గురి



టెహ్రాన్,మార్చి6 ఇజ్రాయిల్ దాడులకు ప్రతిదాడులను ముమ్మరం చేసిన ఇరాన్ ఇజ్రాయెల్ అణు రియాక్టర్‌పై గురిపెట్టిందన్న వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయిల్ అణు కేంద్రాన్ని ధ్వంసం చేస్తామని ప్రకటించింది. ఇజ్రాయెల్ తన అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను డిమోనాకు రక్షణగా మోహరించింది. ప్రపంచంలోనే అత్యంత దుర్భేద్యమైన ప్రదేశంగా మార్చేసింది. ఇక్కడ యారో-2, 3, డేవిడ్ స్లింగ్ వంటి క్షిపణి రక్షణ వ్యవస్థలు ఉన్నాయి. ఇటీవల తన అత్యాధునిక ఐరన్ బీమ్‌ను కూడా ఇక్కడికే తరలించినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతేకాదు.. భూగర్భంలో కొన్ని అంతస్తుల కింద తన అణు కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ సురక్షితంగా ఉంచినట్లు తెలుస్తోంది. డిమోనాపై దాడి చేయడానికి ఇరాన్ అమ్ములపొదిలో డ్రోన్లు, క్షిపణులు వంటి చాలారకాల ఆయుధాలు ఉన్నాయి. రియాక్టర్ నుంచి ఇరాన్ 1200-1500 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇంత దూరం ప్రయాణించేందుకు టెహ్రాన్ అమ్ముల పొదిలో షహిన్ 136 డ్రోన్లు భారీ సంఖ్యలో ఉన్నాయి. ఇది దాదాపు 50 కిలోల పేలుడు పదార్థాలను మోసుకెళ్లగలదు. ఇక క్షిపణుల విషయానికి వస్తే సాహబ్-3, ఖైబర్‌షేకన్, ఎమాద్, ఖుర్రంషహర్, ఫద్ర, సెజ్జిల్, సుమర్ వంటి క్షిపణులున్నాయి. వీటి రేంజి 1300 కిలోమీటర్ల నుంచి 2500 కిలోమీటర్ల వరకు ఉంది. ఇవికాకుండా ఫతా-2 హైపర్ సోనిక్ క్షిపణి కూడా ఉంది. ఇది ఇజ్రాయెల్ గగనతల రక్షణ వ్యవస్థలను కూడా తప్పించుకోగలదు. గతంలో సిరియాతో ఘర్షణ వేళ ఈ రియాక్టర్ సమీపంలో కొన్ని క్షిపణులు పడ్డాయి. ఇజ్రాయెల్ ఏర్పడిన తర్వాత పొరుగు దేశాలు వరుసగా దానితో యుద్ధాలకు దిగాయి. అమెరికా సాయంతో.. వాటిని ఓడించినా.. ఎప్పటికైనా తన ఉనికికి ముప్పు తప్పదని గ్రహించింది. దీంతో నాటి ప్రధాని డేవిడ్ బెన్ గురియన్ తమ దేశాన్ని అణుశక్తిగా మార్చాలనే నిర్ణయానికి వచ్చారు. ఫ్రాన్స్ సాయంతో అణు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఎట్టకేలకు నెగెవ్ ఎడారిలో 'డిమోనా' అనే ప్రదేశంలో ఓ భారీ రియాక్టర్‌ను ఇజ్రాయెల్ నిర్మించింది. ఐరోపా దేశాల టెక్నాలజీ, బ్లూప్రింట్స్, నిపుణుల సాయంతో దీనిని రూపొందించారు. ఇందులోని భూగర్భ బంకర్లలో అణుబాంబులకు వాడే ప్లుటోనియం ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఈ విషయం అతికొద్దిమందికి మాత్రమే తెలుసు. అలా ఇజ్రాయెల్ అణ్వాయుధం తయారీలో డిమోనా రియాక్టర్ కీలక పాత్ర పోషించింది. ఈ రియాక్టర్‌కు ఉత్తరం వైపు 85 కిలోమీటర్ల దూరంలో జెరూసలెం నగరం ఉంది. ఇక 75 కిలోమీటర్ల దూరంలో ఈజిప్ట్ సరిహద్దులు.. 25 కిలోమీటర్ల దూరంలో జోర్డాన్ ఉన్నాయి. ఒకవేళ దాడి జరిగితే ఇక్కడి నుంచి లీకయ్యే రేడియేషన్ ప్రభావం ఈ దేశాలకు కూడా పాకే ప్రమాదం ఉంది.

# యుద్ధం నుంచి వెనక్కి తగ్గబోం

వాషింగ్టన్,మార్చి6 ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సేథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సేథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు



అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

## మరోమారు బొత్సకు అస్వస్థత

అమరావతి,మార్చి6

శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మరోమారు అస్వస్థతకు గురయ్యారు. సభలో ప్రసంగిస్తూ ఇబ్బందిపడటంతో అక్కడి అధికారులు అత్యవసరంగా అసెంబ్లీకి వైద్యులను పిలిపించారు. పరీక్షించిన వైద్యులు.. బీపీలో హెచ్చుతగ్గుల వల్లే అస్వస్థతకు గురైనట్లు వెల్లడించారు. ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు బొత్స ఇంటికి బయల్దేరారు. సభలో ప్రసంగించేటప్పుడు పరిస్థితిని గమనించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆయన్ను విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించే అవకాశం ఉంది. హైబీపీతో ఇబ్బంది పడుతున్న బొత్స.. మండలిలో మాట్లాడుతుండగా కింద పడబోయారు. దీంతో వెంటనే అసెంబ్లీ అధికార వర్గాలు అత్యవసరంగా వైద్యులను పిలిపించి, ఆయన ఛాంబర్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహిరారు. వైద్యులు పరీక్షలు చేసిన తర్వాత.. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు. బీపీలో హెచ్చుతగ్గులు, సరైన సమయానికి భోజనం చేయకపోవడం వంటి కారణాల వల్ల ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారని వైద్యులు వివరించారు. విశ్రాంతి తీసుకోవాలని, అవసరమైతే మరిన్ని వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. అలాగే, బొత్సతో హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బొత్స సత్యనారాయణ హైబీపీతో ఇబ్బంది పడుతున్నారని, బీపీ కంట్రోల్‌లోకి రాకపోతే హాస్పిటల్‌కు వెళ్లాల్సి ఉంటుందని వైద్యులు సూచించారు. దీంతో బొత్సను సహచరులు ఆయన నివాసానికి తీసుకెళ్లారు. ప్రస్తుతం బొత్స సత్యనారాయణ ఆరోగ్యం నిలకడగానే ఉందని సమాచారం. అయితే మూడ్రోజుల విశ్రాంతి అనంతరం శుక్రవారమే బొత్స తిరిగి సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా

ఆయనను మంత్రి లోకేశ్ ఆత్మీయంగా పలకరించారు

## అసంపూర్తిగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ సర్వీస్ రోడ్డు

వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి

సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,మార్చి6 అంబర్‌పేట ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమైన జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న రూ. 1.85 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టుల కేటాయింపులు కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధి మీద ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమని పేర్కొన్నారు.

2014 నుంచి ఇప్పటి వరకు తెలంగాణలో 2,800 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. మరో 2,500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. తద్వారా తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన జిల్లాలతో కలిపి మొత్తం 33 జిల్లాలు కూడా తక్కువ సమయంలోనే జాతీయ రహదారులతో అనుసంధానించామని.. ఇది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని, ప్రయాణ సమయాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.265 కోట్ల వ్యయంతో ఔఊ163 (గతంలో ఔఊ-202) మీద నగరంలోని అంబర్‌పేట క్రాస్ రోడ్డు వద్ద 1.5 కిలోమీటర్ల పొడవైన 4 వరుసల ÷÷-ల ఓవర్‌ను నిర్మించిందని గుర్తుచేశారు. 5 మే, 2025 నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ ఫ్లై ఓవర్‌ను ఘనంగా ప్రారంభించారని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తనతోపాటుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. ఈ ÷÷-ల ఓవర్‌కు అవసరమైన భూసేకరణ పూర్తి కాలేదని అన్నారు. దీని నిర్మాణం జరిగి, ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నప్పటికీ దీని కింద ఉన్న సర్వీస్ రోడ్డు నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో జరగలేదని తెలిపారు. భూసేకరణ విషయంలో కొన్ని శక్తులు అడ్డుతగులుతోండటంతో అనవసరంగా తీవ్ర జాప్యం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది 2018లో మంజూరయినప్పటికీ లేని సమస్యలు సృష్టించి భూసేకరణ పూర్తి కాకుండా కుట్రలు చేసి సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తిస్థాయిలో జరగనివ్వకపోవడంతో ఈ రహదారి వెంట ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని అప్పటి సీఎం కె. చంద్రశేఖరరావు, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డికి అనేకసార్లు తెలియజేశానని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ మంత్రులకు స్వయంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా అనేకసార్లు తెలియజేశారని జీహెచ్‌ఎంసీ కమిషనర్,

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య శిబిరాలను
సద్వినియోగం చేసుకోవాలి
స్పెషలిస్ట్ వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి
అవసరమైన మందుల పంపిణీ
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో
భాగంగా వివిధ మండలాల్లో వైద్య శిబిరాలు
అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ
సంక్షేమ పథకాలు అందేలా చర్యలు
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు పీహెచ్సీ లో
ఉచిత వైద్య శిబిరం ప్రారంచిన ఎమ్మెల్యే నాగరాజు



**ఐనవోలు,06 మార్చి, తరంగాలు** :ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు తెలిపారు. ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని విశ్రాంత ఐపీఎస్ అధికారి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు.తొలుత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం పిహెచ్సిలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సేవల రూం మరియు ఎక్రే రూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని తెలిపారు. వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవాలని



సూచించారు.ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు , ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కీలక



కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు చిన్నవిగా కనిపించినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్య సదుపాయాలు సులభంగా అందేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి



సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు, వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు చిన్నపిల్లలు తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చని తెలిపారు.

ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కావున ప్రజా ప్రతినిధుల నాయకులందరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలందరూ ఈ సేవలు సద్వినియోపరుచుకునే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ డీఎం హెచ్ ఓ అప్పయ్య,హన్మకొండ జిల్లా జేబిఎం అధ్యక్షులు జన్నపురెడ్డి రుక్వెద్ రెడ్డి,బొల్లెపెల్లి మధు, రాకేష్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




## వీర జవాన్లకు అమిత్ షా నివాళులు

ముండాలి శిక్షణ కేంద్రంలో కార్యక్రమం
సీఐఎస్ఎఫ్ అమరుల స్మారకానికి పుష్పాంజలి
సేవలో ప్రాణత్యాగం చేసిన జవాన్లకు గౌరవం



**డెస్క్, 6 మార్చి (తరంగాలు ప్రతినిధి):** కేంద్ర గృహ మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా ఒడిశా రాష్ట్రంలోని ముండాలి శిక్షణ కేంద్రంలో సీఐఎస్ఎఫ్ అమర జవాన్లకు నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన సీఐఎస్ఎఫ్ సిబ్బందిని స్మరించుకుంటూ అమర వీరుల స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి గౌరవ నివాళులు తెలిపారు. ముండాలిలోని సీఐఎస్ఎఫ్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన జవాన్ల సేవలను కేంద్ర మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా పూర్తి గౌరవాలతో కార్యక్రమం నిర్వహించబడింది.సేవలో ప్రాణత్యాగం చేసిన సిబ్బంది త్యాగం దేశానికి స్ఫూర్తిదాయకమని అధికారులు పేర్కొన్నారు. భద్రతా దళాల ధైర్యసాహసాలు దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సీఐఎస్ఎఫ్ తమ అమర వీరుల పట్ల గల గౌరవం, కృతజ్ఞతను మరోసారి చాటుకున్నట్లు అధికారులు తెలిపారు.

## హన్మకొండలో చెయిన్ స్నాచింగ్ కలకలం



ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా ఘటన
మహిళ మెడలోని బంగారు చెయిన్
లాక్కొని పరారీ
సీసీటీవీ ఆధారంగా
దుండగుల కోసం గాలింపు

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 06,తరంగాలు :** హన్మకొండలోని ఎక్సైజ్ కాలనీలో చెయిన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. ఉదయం ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలోని బంగారు చెయిన్‌ను గుర్తు తెలియని దుండగులు లాక్కొని బైక్‌పై పరారయ్యారు. బాధితురాలు మామిండ్ల నవ్య ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా ఇద్దరు దుండగులు బైక్‌పై వచ్చి ఒక్కసారిగా ఆమె మెడలో ఉన్న బంగారు చెయిన్‌ను లాక్కొని అక్కడి నుంచి పారిపోయినట్లు సమాచారం. ఈ ఘటనతో కాలనీలో భయాందోళనలు నెలకొన్నాయి. ఈ ఘటనపై బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ దుండగులను గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను

# విజయవంతం చేద్దాం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో,మార్చి 6,తరంగాలు:** జిల్లాలో అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్డు భద్రత, వైద్య సేవల విస్తరణ, మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, వసతి గృహాల్లో పారిశుధ్యం, విద్యార్థుల భోజన సదుపాయాలపై అధికారులు తరచూ తనిఖీలు చేయాలని తెలిపారు.అలాగే మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల బలోపేతం, ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

హనుమకొండ కలెక్టర్
చాహత్ బాజ్‌పాయ్

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 06,తరంగాలు :** స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం హనుమకొండలోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పూల్ పరిసరాలను ప్రత్యక్షంగా పరిశీలించి పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. పూల్ పరిసరాల్లో జరుగుతున్న మరమ్మతులు, సౌకర్యాల అభివృద్ధి పనులను సమీక్షిస్తూ ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. సిమ్మింగ్ పూల్ పనులపై హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోత్ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, టీజీఐఐసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను ప్రజలకు మరింత ఉపయోగకరంగా మార్చేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పూల్‌కు వచ్చే యువత,



విద్యార్థులు, క్రీడాకారులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. పూల్ నిర్వహణలో ప్రమాణాలు పాటిస్తూ క్రీడాకారులు సురక్షితంగా సాధన చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించాలని పేర్కొన్నారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఏప్రిల్ ఒకటి నుండి స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, సంబంధిత శాఖల ఇంజనీర్లు, కోచ్



లు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన-పగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు







**మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి 6,తరంగాలు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజులు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మహబూబాబాద్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ హౌసింగ్ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూఇందిరమ్మ ఇల్లు కొట్టుకోవడానికి స్థలం ఉంది కానీ చాలా వరకు ఎల్ 3 వరకు ఉన్నాయి దాని ఎల్ 1 కి మార్చి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు.నా నియోజకవర్గంలో వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి ప్రాంతాలలో ఇసుక మీద చాలా కుటుంబాలు గత కొన్ని ఏండ్లగా ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారికి ఒక్క ఇసుక పాలసీ తీసుకోని రావాలని మంత్రిని కోరారు.జిల్లా ఎస్పీ, కలెక్టర్ల ఆధ్వర్యంలో ఆపరేషన్ ముస్కాన్ జరుగుతుందా లేదా ప్రజలకు ఎలాంటి అవగాహన సదస్సు కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.వైద్య ఆరోగ్యశాఖ మరియు ఒక స్పెషల్ బృందాలతో లింగ నిర్ధారణ చేస్తున్నారని నా దృష్టికి వచ్చింది సెంటర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి కోరారు.ఈ సమావేశానికి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సి రవీందర్ రావు, శాసన సభ్యులు మురళీ నాయక్, దొంతి మాధవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

# డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి, మార్చి 06,తరంగాలు :**నూతన వధూవరులను డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆశీర్వదించారు.వరంగల్, ఉర్సు గుట్ట సమీపంలోని నాని గార్డెన్స్ లో జరిగిన రంగశాయిపేట కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కర్నె రవీందర్ - ప్రభావతి ప్రథమ కుమారుడు వంశీ - కావ్య వివాహ మహోత్సవంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించారు.వారి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమార స్వామి , రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మాదాసి రాజు , భకం హరిశంకర్ , కాశిబుగ్గ మండల అధ్యక్షులు రజనీష్ నేత, బీజేపీ సీనియర్ నాయకులు కూచన క్రాంతి , మామిడాల సతీష్, ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన

# రిలే నిరాహార దీక్షలు




**ఇల్లందు ప్రతినిధి మార్చి6,( తరంగాలు)** ఇల్లందులో తుడుందేబ్బ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న, రిలే నిరాహార దీక్షలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగ్గెల రామస్వామి మాట్లాడుతూ, ఇల్లందు మండలం 588 సర్వే నెంబర్లు లో 5 ఎకరాల ఇంటి స్థలాలకు పట్టాలిచ్చారు. ఆ స్థలాలలో ఇల్లులు సాంక్షన్ ఆర్డర్ రాగ రెండు విడుతలుగా 350, 450 సిమెంట్ కట్టలు డ్రా చేశారని. ఇండ్ల బిల్లులు డ్రా అయ్యాయని తెలిపారు. కానీ ఆ స్థలంలో 21 మంది బేస్మెంట్లు నిర్మాణాలు జరగగా .ఈ మొత్తం దొడ్డిదారిన తరలించారని అన్నారు. ఆదివాసీలకు 588 సర్వే నెంబర్ లో పట్టాలు ఉన్నాయి. వారికి ఇల్లు నిర్మాణాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆదివాసి మనుగడె లక్ష్యంగా ఏజెన్సీలో వన్ బై సెవెంటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ దీక్ష కార్యక్రమంలో కుంజ కిరణ్ కుమార్, సిహెచ్ అనసూర్య, బిజ్జ నరసయ్య, కల్తీ అంజయ్య, పూనెం అనసూర్య, రాంబాబు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక

# రంజాన్ పండుగ

**మనలో సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది**

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది**

**దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు**









**వరంగల్ ప్రతినిధి,06 మార్చి, తరంగాలు :** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ - ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధి లోని ఎనుమాముల 100 ఫీట్ రోడ్డు శుభం గార్డెన్స్ నందు 3,14,43 డివిజన్ల లోని మైనారిటీ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ - ఏ - ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.తొలుత సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు కజ్జూర తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు.ద అనంతరం ముస్లిం పెద్దలు సోదరులు ఎమ్మెల్యే నాగరాజు కు తలకు టోపీ పెట్టి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రమైన మాసం అన్నారు. రంజాన్ మాసంలో కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఇఫ్తార్ విందుతో సోదరభావం పెంపొంది లౌకిక విలువలు కాపాడుతూ ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతుందంటారు. చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు ముందస్తు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ప్రజా ప్రతినిధులు డివిజన్ల మైనారిటీ నాయకులు, సోదరులు, డివిజన్ల నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వైరాలో విజృంభించిన

# మద్యం సిండికేట్ మాఫియా

**పల్లెటూరు కిరాణా షాపుల్లో కూడా మద్యం అమ్మకాలు**

**24/7 యదేచ్ఛగా సాగుతున్న దందా**

**బెల్ట్ షాపులకు అక్రమంగా తరులుతున్న మద్యం**

**ఎమ్మార్పీ పై 30 నుండి 50 రూపాయలు అధిక ధర విక్రయాలు**


**పట్టించుకోని వైరా ఎక్సైజ్ శాఖ అధికారులు**





**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** వైరాలో మద్యం సిండికేట్ మాఫియా యదేచ్ఛగా కొనసాగుతుంది. వైరా మండలంలోని 5 వైన్ షాపులు, రెండు బార్ అండ్ రెస్టారెంట్లు సిండికేట్ గా ఒప్పందం కుదుర్చుకొని... మద్యాన్ని బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారు... వైరా మండలంలో ఒక్కొక్క గ్రామానికి ఐదు కు పైగా బెల్ట్ షాపులు వెలి శాయి.. మండలంలో దాదాపు 200కు పైగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు... అధిక రేట్లకు అమ్మకాలు జరుపుతూ అమాయక ప్రజల నుండి సొమ్మును ప్రత్యక్షంగా బెల్ట్ షాప్ నిర్వాహకులు పరోక్షంగా.. వైన్ షాప్ సిండికేట్ నిర్వాహకులు అక్రమంగా అధిక వసూళ్లకు పాల్పడుతూ దర్జాగా లాభాలు గడిస్తున్నారు.బెల్టు షాపు నిర్వాహకులకు ఒక్కొక్క కోటర్కు 30 నుండి 50 రూపాయల వరకు ఎంఆర్పి కంటే అదనంగా సిండికేట్ నిర్వాహకులు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. అయినప్పటికీ బెల్ట్ షాప్ నిర్వాహకులు ఏమాత్రం మద్యం కొనుగోలు విషయంలో వెనక్కి తగ్గటం లేదు. సిండికేట్ అధిక ధరలను సాకుగా చూపుతూ బెల్ట్ షాపు నిర్వాహకులు కూడా గ్రామాల్లో అధిక వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో గ్రామాల్లో మద్యం ప్రియులు మద్యం సేవించాలంటే ఇబ్బంది పడుతున్నప్పటికీ గత్యంతరం లేని పరిస్థితుల్లో కోటర్ కు 70 రూపాయలకు పైగా అదనంగా వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. కూలి నాలి చేసుకుని శ్రమ చేసిన కార్మిక సోదరులు సాయంకాలం మద్యం అలవాటు ఉన్నవారు ఉపశమనం కోసం మద్యం సేవించాలంటే ఆ మద్యం ప్రియుల జేబుకు చిల్లు పడుతుంది. సిండికేట్ నిర్వాహకులు ఒక్కొక్క కోటరుకు అత్యధిక ధర వసూలు చేస్తుండటంతో బెల్ట్ నిర్వాహకులు గ్రామాల్లో కృత్రిమ ధరను.. సృష్టించి.. ఇష్టం వచ్చినట్లుగా. వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్ గా ఏర్పడి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న సిండికేట్ల అదనపు దోపిడీ వ్యవహారం వైరా ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులతో పాటు సిబ్బందికి తెలిసినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు తెలిసి తెలియనట్లుగా వ్యవహరించటం పట్ల.. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వైరా మున్సిపాలిటీ పరిధితోపాటు వైరా మండల పరిధిలోని 22పంచాయితీల్లో.. 24 గంటలు మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు పర్యవేక్షణ కరువైందని పలువురు విమర్శిస్తున్నారు. అతి తక్కువ సమయంలో.. జేబులు నింపుకునేందుకు వైన్ షాప్ నిర్వాహకులు వ్యవహరిస్తున్న దోపిడీ విధానంపై.. కనీసం చర్యలు తీసుకోకపోవడం పై వైరా ఎక్సైజ్ అధికారులపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. కూలీ నాలి చేసుకునే అమాయక మద్యం ప్రియులనుండి అక్రమంగా దౌర్జన్యంగా వారి బలహీనతను ఆసరాగా తీసుకొని జేబులు నింపుకుంటున్న అటు వైన్ షాప్ సిండికేట్ నిర్వాహకులు గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వాహకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వైరాలో వైన్ షాపుల సిండికేట్ దందా మాఫియాకు చరమగీతం పాడాలని గ్రామాల్లోని మహిళలు సామాజికవేత్తలు, విద్యావంతులు వైరా ఎక్సైజ్ శాఖ అధికారులను కోరుతున్నారు.

THARANGALU DAILY NEWS
శనివారం 01,మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు



# రాయపర్తిలో లిక్కర్ సిండికేట్ దందా

## అడ్డగోలు సంపాదనే లక్ష్యంగా అడ్డదారులు





**రాయపర్తి ప్రతినిధి,మార్చి 06,తరంగాలు** :అడ్డగోలు సంపాదనే లక్ష్యంగా మద్యం వ్యాపారులు ఏకమై అడ్డదారులు తొక్కుతున్నారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మద్యం విక్రయాల్లో సిండికేట్ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది.మద్యం వ్యాపారంలో ఆరి తేరిన కొందరు వ్యాపారులు ఎక్కువ లాభాలను అర్జించేందుకు సిండికెటుగా మారి చక్రం తిప్పుతున్నారు.రాయపర్తి మండల కేంద్రంలో మూడు మద్యం షాపులు ఉండగా అందులో ఒక షాపు నుండి సంబంధిత అధికారుల సూచనల మేరకే మండలంలోని వివిధ గ్రామాల బెల్ట్ షాపు యజమానులకు నిత్యం మద్యం సరఫరా చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మద్యం షాపులు దక్కించుకున్న వారు సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలో గల్లి గల్లి కో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకుల నుండి క్వార్టర్ కు 20 రూపాయలు ఫుల్ బాటిల్ కు 80 రూపాయల చొప్పున ఎమ్మార్పీ కంటే అదనంగా పైసలు వసూలు చేస్తూన్నారు. మీరు గ్రామాల్లో యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరపండి. మీ వద్దకు ఏ అధికారి రాడు. రాకుండా చూసుకునే బాధ్యత మాది.అంటూ బెల్ట్ షాపు నిర్వాహకులకు భరోసా కల్పిస్తున్నారు అనే సమాచారం. అయితే నెల నెల ఎక్సైజ్,పోలీస్ అధికారులకు మామూలు ముట్టడంతో బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడుదారిన పడుతున్నారని, మంచినీరు దొరకని గ్రామాల్లో సైతం మద్యం ఏరులై పారుతోందని గ్రామస్తులు చెబుతున్నారు.ఈ సిండికేట్ దందాకు ఎక్సైజ్ అధికారులు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో మూడు క్వార్టర్లు ఆరు ఫుల్ బాటిల్లు గా మద్యం అమ్మకాలు గ్రామాల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి.ఇందుకు ప్రతిఫలం గా సంబంధిత అధికారులకు భారీ నగదు నజరానాలు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు సిండికేట్ దందాపై దృష్టి సారించి ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలు వసూలు చేస్తున్న షాపులను సీజ్ చేయడంతో పాటు గ్రామాల్లో విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

- సిండికేట్ దందాకు ఎక్సైజ్అధికారుల పచ్చ జెండా
- ధనార్జనే దేయంగా గ్రామాల్లో బెల్ట్ షాపులకు ప్రోత్సాహం
- నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ శాపులకు మద్యం అమ్మకాలు
- ఎమ్మార్పీ కంటే క్వార్టర్కు 20 రూపాయలు అదనంగా వసూలు
- పట్టించుకోని ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు

## ఎమ్మెల్యేకి వినతి పత్రం అందించిన వ్యాపారస్తులు



**ఇల్లందు ప్రతినిధి మార్చి 6 ( తరంగాలు)** ఇల్లందు కొత్త బస్టాండ్ ఆర్టీసీ పరిధిలో, గత కొన్ని సంవత్సరాల నుంచి దుకాణాలు పెట్టుకొని వ్యాపారం చేసుకుంటు జీవనాన్ని సాగిస్తున్నామని. ప్రస్తుతం ఆర్టీసీ అధికారులు నూతన టెండర్లు పిలిచి కిరాయిలు పెంచి మా పొట్ట కొడుతున్నారని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మా యందు దయవుంచి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి,పాత కిరాయిలే రెన్యువల్ చేసి యధావిధిగా మా వ్యాపారాలు మేము చేసుకునేలా చూడాలని వ్యాపారస్తులు ఎమ్మెల్యేను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సారయ్య,అత్తర్ పాషా, రాము,వెంకటేశ్వర్లు,వరుణ్,బాబు,భరత్,ఉపేందర్,అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం,మంచినీరు,వీధిలైట్లు

# సమస్యలపై ప్రత్యేక దృష్టి



**ఇల్లందు ప్రతినిధి మార్చి 6, ( తరంగాలు)** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు కౌన్సిలర్ మహమ్మద్ కుష్బూ మున్నా తనదైన శైలిలో వార్డుపై దృష్టి సారించారు. ప్రధానంగా ప్రజలు పారిశుధ్య విషయంలో, వీధిలైట్లు, నీటి సరఫరా విషయంలో ఇబ్బందులు జరగకుండా ఆమె ప్రత్యేక ప్రణాళిక చేపట్టారు. గత రెండు మూడు రోజులుగా వార్డులో చెత్త చెదారం ఎక్కడ పేరుకుపోయిందో వాటిని పరిశీలించి. మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు. వార్డు ప్రజలు ఎలాంటి ఇబ్బంది ఎదురుకోకుండా ఉండాలని, వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజలలో విశ్వాసాన్ని చూర కొంటున్నారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం

- కర్ణాటక ప్రభుత్వ కీలక నిర్ణయం
- పిల్లల ఆరోగ్యం రక్షణే లక్ష్యం
- దేశంలో ఇదే తొలి చర్య




**డెస్క్, 6 మార్చి (తరంగాలు ప్రతినిధి):** ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం విపరీతంగా పెరిగిపోవడంతో చిన్నారులపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 సంవత్సరాల



కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కర్ణాటక అసెంబ్లీలో 2026--27 వార్షిక బడ్జెట్ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ విషయాన్ని వెల్లడించారు. చిన్నారుల్లో మితిమీరిన స్మార్ట్‌ఫోన్ వినియోగం వల్ల అనేక రకాల మానసిక మరియు శారీరక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తీవ్రమైన ప్రభావాలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు.పిల్లలపై సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రభుత్వం తెలిపింది. చిన్న వయస్సులోనే డిజిటల్ వ్యసనం పెరగడం వల్ల చదువుపై దృష్టి తగ్గడం, నిద్రలేమి, ఒత్తిడి వంటి సమస్యలు పెరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. అందుకే 16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియా వినియోగాన్ని పరిమితం చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మైనర్లకు సోషల్ మీడియా వినియోగంపై నియంత్రణలు అమలులో ఉన్నాయి. అయితే భారతదేశంలో 16 సంవత్సరాల లోపు పిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధించిన తొలి రాష్ట్రంగా కర్ణాటక నిలిచింది. ఈ నిర్ణయం ఇతర రాష్ట్రాలకు కూడా మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మండుతున్న ఎండలు

- మార్చి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు పెరుగుదల
- భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం
- ఆరు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు





**హైదరాబాద్, 6 మార్చి (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణలో వేసవి తన ప్రభావాన్ని ముందుగానే చూపిస్తోంది. మార్చి నెల ప్రారంభంలోనే సూర్యుడు భగభగ మండుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత పెరిగే ఎండల తీవ్రత ఈసారి ఫిబ్రవరి రెండో వారం నుంచే ప్రారంభమైంది. తాజాగా ములుగు జిల్లా మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో కూడా 38.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే సుమారు 2.2 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశం ఉందని అంచనా వేస్తూ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. మిగిలిన 27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు ప్రకటించారు.ఈ వారంలో రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఒకటి నుంచి ఒకటిన్నర డిగ్రీల వరకు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం నుంచి తెలంగాణ వైపు పొడి, వేడి గాలులు వీస్తుండటమే ఈ తీవ్రతకు ప్రధాన కారణమని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని హెచ్చరిస్తున్నారు. శరీరం డీహైడ్రేట్ కాకుండా తగినంత నీరు,



పండ్ల రసాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున చల్లని ప్రదేశాల్లో ఉండాలని నిపుణులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం:సింగపురం ఇమ్మానియేల్ రాజ్





స్టేషన్ ఘన్పూర్,మార్చి 7 (తరంగాలు): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని స్టేషన్గన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరా కుమారుడు యువనాయకులు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండల్ నష్కల్ గ్రామానికి చెందిన భాష మోష గారు ఇటీవల మరణించిన విషయం తెలుసు కొని వారి నివాసానికి వెళ్లి మోష చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూరు మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి మణీ ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జీడి కోర్నెల్ ,బిసి సెల్ అధ్యక్షులు కండ్లకోలు బాలరాజు ,అరూరి దేవిడ్ , బాలస్వామి ,బట్టమేకల శివరాజ్ ,గణేష్ ,రాజు ,ప్రతిష్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలపై టియు డబ్ల్యు జే

## (టీజేఎఫ్) ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి కి వినతి

### అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కారానికి హామీ

ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు : ఖమ్మం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టి యు డబ్ల్యూ జె (టి జి ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో ప్రగతి ప్రణాళిక పై జరిగిన సమీక్ష సమావేశంలో రాష్టం రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన టిజె యఫ్ నాయకులు ,వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు తక్షణమే పంపిణీ చేయాలని ,జర్నలిస్టులకు అక్రిడేషన్ కుదింపు చేసే జీవో నెంబర్ 252 సరిచేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. గత ఎన్నో రోజులుగా తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనేకసార్లు విజ్ఞప్తి చేశామని గుర్తు చేశారు. అనంతరం మంత్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఉన్నతాధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి ఓ స్పష్టమైన నిర్ణయాన్ని తెలుపుతామని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ నేతలకు హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో టియుడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాసరావు, జిల్లా సహాయ కార్యదర్శి వెన్నబోయిన సాంబశివరావు, టెంజ్ జిల్లా కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శులు బిగ్ టివి భాస్కర్, ఆర్ టి వి ఉదయ్, సిక్స్ టివి హరీష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్, జిల్లా నాయకులు తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల్లో టాయిలెట్లు,

## తాగునీటి సౌకర్యాలపై దృష్టి సారించాలి

### జిల్లా అధికారులకు ఎమ్మెల్సీ తాతా మధు విజ్ఞప్తి
### కేవలం పథకాలే కాదు,రైతులకు అవగాహన ముఖ్యం


ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు : శుక్రవారం నాడు ఖమ్మం సమీకృతి జిల్లా అధికారుల సముదాయంలో ఏర్పాటు చేసిన '99 రోజుల కార్యాచరణ ప్రణాళిక' సమావేశం నందు ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై పలు కీలక సూచనలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు.తాత మధు మాట్లాడుతూ,అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామ పంచాయతీల నుండి మున్సిపాలిటీల వరకు ఉన్న ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం కలగకుండా,అధికారులందరూ వారితో సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధికారులను కోరారు. కేవలం ప్రభుత్వ పథకాల చర్చకే పరిమితం కాకుండా, రైతు వేదికల ద్వారా రైతులకు ఆధునిక సాంకేతికత, ఎరువులు, పురుగుల మందుల వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు విచ్చలవిడిగా ఎరువులు వాడకుండా భూసార పరీక్షలు చేయించుకునేలా ఏఈఓలు, ఏఓలు బాధ్యత తీసుకోవాలని, రైతు వేదికల్లో దీనిపై విధిగా చర్చ జరగాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటలైజేషన్ కన్నా ముందు కనీస సౌకర్యాలైన టాయిలెట్లు, తాగునీటి వసతిపై దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా యుక్త వయస్సులో ఉన్న బాలికలు పాఠశాలల్లో టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు. అలాగే డిజిటలైజేషన్ కోసం అవసరమైన ఫండింగ్పై స్పష్టత ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో గర్భిణీలు, బాలింతలకు అందించిన 'న్యూట్రిషన్ కిట్' పంపిణీ ప్రస్తుతం నిలిచిపోయిందని, దీనివల్ల పేద మహిళలు ఇబ్బంది పడుతున్నారని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళల ప్రయోజనార్థం ఈ కిట్లను వెంటనే




పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పర్యావరణ పరిరక్షణను పాఠశాల పాఠ్యాంశాల్లో (కరి కులం) చేర్చాలని సూచించారు. కేవలం చెట్లు నాటడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు, తద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా ఓరియంటేషన్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని కోరారు. గ్రామాల్లో కోతులు, వీధి కుక్కల బెడదను అరికట్టాలని అధికారులను కోరారు. హోటళ్లు, ఫుడ్ సెంటర్లలో ఆహార తయారీలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. చివరగా, ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కేవలం రొటీన్ కార్యక్రమంలా కాకుండా, ఆశించిన మార్పు రావాలంటే ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని" ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మంత్రి, పశుసంవర్ధకం, పాడి పరిశ్రమ, మత్స్యశాఖ క్రీడా మంత్రి వాకటి శ్రీహరి, రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 06, (తరంగాలు):కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన చింత కరుణాకర్-సరిత ల కుమార్తె వర్షిణి-సాయి కృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుకు సంక్షేమ పథకాలు చేరాలి

### -- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - ఐ ఐడీఓసీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మర్చి. 06,( తరంగాలు )అర్హులైన ప్రతి లబ్ధిదారుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమం"పై ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యేలు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడ చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపయోగంలో లేని వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలను సమర్థంగా వినియోగంలోకి తీసుకురావాలని



తెలిపారు.పాఠశాల వాహనాలు ఫిట్నెస్ లేకుండా నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని, జీపీఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాల పర్యవేక్షణ చేయాలని మంత్రి సూచించారు. స్లమ్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, నిర్మాణంలో వేగం పెంచాలని తెలిపారు. ఎక్కడైనా నిధుల సమస్య ఉంటే వెంటనే నివేదికలు పంపాలని సూచించారు.ప్రతి హాస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తరచూ తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులతో కలిసి భోజనం చేసి సమస్యలు తెలుసుకోవాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి జాబితా తయారు చేయాలని సూచించారు. మార్చి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణం ప్రారంభం కాని ఇండ్లను లబ్ధిదారుల అంగీకారంతో రద్దు చేయాలని పేర్కొన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించి సమాచారం వారి సెల్ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

## అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరం





కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 06,(తరంగాలు):కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ లో ఈ నెల 8వ తేదీ న అంతర్ముఖ, ఆనంద, ఆరోగ్య యోగ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చిర్ర యాకాంతం గౌడ్,చింతనూరి సతీష్ లు తెలిపారు.ఈ యోగ శిబిరం శ్రీ సత్యసాయి ధ్యానమండలి, విజయవాడ ఆధ్వర్యంలో, పూజ్యశ్రీ బిక్షమయ్య గురూజీ మార్గదర్శకత్వంలో జరిగే ఈ శిబిరంలో యోగాభ్యాసం ద్వారా శారీరక-మానసిక ఆరోగ్యం మెరుగుపర్చుకోవడం, అంతర్ముఖ ఆనందాన్ని పొందడం, జీవితాన్ని సానుకూల దృక్పథంతో సాగించడం వంటి అంశాలపై సాధన మరియు ఉపన్యాసాలం నిర్వహిస్తారు. ఈ యోగ శిబిరంలో పాల్గొనే వారికి జీవితంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయని వారు పేర్కొన్నారు.ఈ శిబిరంలో పాల్గొనదలచిన వారు ముందుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆసక్తి గల భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వైద్య శిబిరం విజయవంతం..



పాలేరు ఆర్సీ, మార్చి 6 (తరంగాలు) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరం విజయవంతం అయిందని మండల వైద్యాధికారులు సాయికుమార్, లక్ష్మిలోహిత తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్వో) హాజరైనారని తెలిపారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, ఆర్థోపెడిక్, గైనిక్, చిన్నపిల్లల వైద్య రంగాలలో నిపుణులైన వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. జనరల్ మెడిసిన్ విభాగానికి డాక్టర్ ఎన్ రాంప్రసాద్, ఆప్తమాలజీ డాక్టర్ ఆస్మాషేక్, ఆర్థోపెడిక్ డాక్టర్ ఎం చంద్రశేఖర్, గైనకాలజీ డాక్టర్ దివ్యశ్రీ, డెంటల్ డాక్టర్ ఎస్ సబితారాణి హాజరై ఈ శిబిరంలో మొత్తం 351 మంది రోగులకు వైద్య సేవలు అందించారని తెలిపారు. అందులో 140 మంది పురుషులు, 251 మంది మహిళలు ఉన్నారు. అలాగే 30 మంది గర్భిణీలు (ఏఎన్సీ కేసులు), 40 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. మొత్తం 110 రక్త పరీక్షలు నిర్వహించగా, 30 మంది రోగులను మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా వైద్యాధికారి డా. డి. రామారావు, అదనపు డీఎంహెచ్ వో డా. బి. చందు నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ వో డా. వేణు మాధవ రావు, కుసుమంచి సర్పంచ్ కొండ కృష్ణవేణి సందర్శించి వైద్య సేవలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సిబ్బందికి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. ఈ. సాయి కుమార్, డా. ఎస్. లక్ష్మి లోహిత ఆధ్వర్యంలో నిర్వహించగా, స్టాఫ్ నర్సులు, ఎంఎల్ హెచ్ పీలు, హెల్త్ సూపర్వైజర్లు, ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొని సహకరించారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక అమలులో అందరూ భాగస్వామ్యం కావాలి



కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి. 06, తరంగాలు:పట్టణాలు,గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యాచరణ మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో రైతు వేదిక నందు శుక్రవారం రోజున మున్సిపల్ కమిషనర్ టి శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్నతో కలిసి పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు.ఈ సందర్భంగా డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రూపొందించిందన్నారు.పట్టణాలు, గ్రామాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మౌలిక వసతుల కల్పన, పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వార్డులు, కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా వచ్చే 99 రోజులలో పట్టణాభివృద్ధి, రోడ్లు,డ్రైనేజీలు,తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి అంశాల్లో స్పష్టమైన మార్పులు కౌన్సిలర్లు వేముల భారతి,ధారావత్ కిషోర్,కనుకుల సుభద్ర,తరాల వీరేష్,బానోత్ విజయ, వల్లందాస్ ఉమా,జాటోత్ సుజాత,బానోత్ అరుణ కుమారి,మేకల శారద,దూడపాక కృష్ణ,ఆగే రాము,రావుల వినయ్ రెడ్డి,అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.